క్లుప్తంగా

12 నుంచి సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ

పిట్టలవానిపాలెం: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో పారిశుద్ధ్యం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, వీధి దీపాలు, పలు అంశాలపై మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉద్యోగాలకు 31 మంది ఎంపిక

రేపల్లె రూరల్: పట్టణంలోని శారద ఐటీఐ కళాశాలలో పేరేచర్ల జోనల్ ప్రైవేట్ కంపెని ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 31 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ బడుగు వెంకట నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సుస్థిర సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు



పిట్టలవానిపాలెం: సుస్థిర సేంద్రియ వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని మంతెనవారిపాలెం యూనిట్ ఎల్‌టీ సౌజన్య తెలిపారు. మండలంలోని గోకరాజునల్లిబోయినవారిపాలెంలో రైతు మేకల వీరయ్య వరి పొలంలో శుక్రవారం వరి నారు మడిని శుద్ధి చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవామృతంతో వరి పైరు బలంగా పెరుగుతుందని తెలిపారు. జీవామృతం తయారీకి 5 లీటర్ల ఆవు మూత్రం, 20 లీటర్ల నీరు, 2 కిలోల ఆవుపేడ, పుట్ట మన్ను గుప్పెడు, శనగ పిండి అరకేజీ ప్లాస్టిక్ డ్రమ్ములో కలియబెట్టాలని తెలిపారు. దీనిని వరి పొలంలో పిచికారీ చేయడం వల్ల పైరు ఏపుగా పెరుగుతుందని తెలిపారు.

ప్రారంభమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు

రేపల్లె రూరల్: ప్రభుత్వ అందిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని స్కిల్ డెవలప్‌మెంట్ రేపల్లె ఇన్‌చార్జి సీహెచ్ రవికుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ పీఎంకేవీవై ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ట్రైనింగ్ సెంటర్‌లో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుల్లో శిక్షణ అందిస్తారని తెలిపారు. పరిశ్రమలకు అనుగుణంగా ఇవ్వనున్న ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ సర్టిఫికెట్‌తో పాటు అర్హతలను బట్టి అభ్యర్థులకు ఆయా కంపెనీలలో ఉద్యోగ కల్పన లభిస్తుందని చెప్పారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఇంటర్ గాని, ఏదైనా డిగ్రీ చదివి పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు 93474 68946 నంబరుకు సంప్రదించవచ్చని వెల్లడించారు.

నిబంధనల ప్రకారమే ఎస్ఎంసీ ఎన్నిక

చెరుకుపల్లి: పాఠశాల విద్యాకమిటీ ఎన్నిక నిబంధనల ప్రకారం నిర్వహిస్తే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని నడింపల్లి ఎంపీపీ (హెచ్‌ఈ) పాఠశాల ఉపాధ్యాయుడు మొగలిపువ్వు శ్రీనివాసరావు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నిలకు రెండు రోజుల ముందుగానే విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు తెలియపరిచానన్నారు. ఎన్నికకు 8మంది వచ్చి సంతకాలు చేసిన తరువాతే ఎన్నిక ఏకగ్రీవం అయిందని అన్నారు. అయితే గ్రామంలో కొందరు వ్యక్తులు పాఠశాల విద్యా కమిటీ ఎన్నికను కూడా రాజకీయం చేయాలని తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు.

భవన నిర్మాణాలకు భూమి పూజ




నగరం: రాష్ట్రీయ ఉచ్చతర్ సర్వశిక్షా అభియాన్ (రూసా) నిధులతో కళాశాలలో నూతన భవన నిర్మాణాలు చేస్తున్నట్లు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్యచౌదరి చెప్పారు. స్థానిక ఎస్వీఆర్ఎం కళాశాలలో శుక్రవారం నూతన భవన నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. నూతన భవన నిర్మాణాలకు రూసా కోటి రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనగాని హరికృష్ణ, డాక్టర్ వీరరాఘవయ్య, ఎస్‌వీకే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శాంతించిన కృష్ణమ్మ..



భట్టిప్రోలు మండలం ఓలేరు పల్లెపాలెం వద్ద వరద నీటి ప్రవాహం



పెసర్లంక అరవింద వారధి వద్ద వరద ప్రవాహం



పోతార్లంక సమీపంలో వరద నీటిలో అరటి తోట



దోనేపూడి కరకట్ట దిగువున వరద నీటిలో రాకపోకలు



లంక గ్రామాలకు వెళుతున్న 104 వాహనం

కొల్లూరు : కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చితే పంటలు కోల్పోతామన్న రైతుల ఆవేదన.. కృష్ణా నది విశ్వరూపానికి ఎటువంటి పెను విపత్తు చోటుచేసుకుంటుందోనన్న భయాందోళనతో గడుపుతున్న తీర ప్రాంత వాసులు. అధికారులకు శాంతించిన కృష్ణమ్మ ఊరట కలిగించింది. కృష్ణమ్మ ఉద్ధృతి శుక్రవారం తెల్లవారుజాము నుంచి తగ్గడంతో నదీ తీర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని సుమారు 18 గ్రామాలకు తోడు, గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలోని ఐదు లంక గ్రామాల ప్రజలు మూడు రోజుల నుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగించారు. వరద నీటిని భారీగా ప్రకాశం బ్యారేజ్ నుంచి దిగువుకు విడుదల చేసిన పక్షంలో గ్రామాలు వరద ముంపు భారిన పడతాయన్న ఆందోళనకు గురయ్యారు. లంక గ్రామాల్లోని సుమారు 9 వేల ఎకరాలకు పైగా వాణిజ్య పంటలైన పసుపు, కంద, అరటి, తమలపాకు, బొప్పాయి, కూరగాయలు, మొక్కజొన్న, జామను రైతులు సాగు చేస్తున్నారు. తోటలు వరద ముంపునకు గురయ్యి.. నష్టాల పాలవుతామన్న ఆందోళనతో రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. పెసర్లంక అరవింద వారధి ఎగువున ఏర్పడిన గండి నుంచి నీరు పల్లపు భూముల్లోకి ప్రవేశించకుండా ప్రజా చైతన్యంతో అడ్డుకట్ట ఏర్పాటు చేశారు. దిగువ భాగం నుంచి నీటి ఊట భారీగా రావడంతో.. యంత్రాల సాయంతో అడ్డు కట్టను పటిష్ట పరిచేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కృష్ణా నదీ తీర ప్రాంత గ్రామాలకు ప్రస్తుతానికి వరద ముప్పు తొలగడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంటున్నారు. దోనేపూడి కరకట్ట దిగువనున్న లోలెవల్ వంతెనపై నుంచి నీరు ప్రవహిస్తోంది. చినరేవు వెంబడి పల్లపు భూముల్లో పలుచోట్ల ఇటుక బట్టీలు, గడ్డి కయ్యలు, అరటి తోటల్లోకి వరద నీరు ప్రవేశించింది. ప్రకాశం బ్యారేజ్ నుంచి 2.52 లక్షల క్యూసెక్కులకు పరిమితం చేసి దిగువకు విడుదల చేస్తుండటంతో నదిలో నీరు తగ్గుముఖం పట్టి, నదీ ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది.

సాధారణంగా వరద ప్రవాహం

భట్టిప్రోలు: మండలంలోని పల్లెపాలెం వద్ద 10 అడుగుల ఎత్తులో వరద నీరు ప్రవహిస్తోంది. లంక గ్రామాల్లోని పెదపులివర్రు–పెసర్లంక, ఓలేరు–పెసర్లంక, కోళ్లపాలెం–పెసర్లంక చప్టాల కింద నుంచి నీటి ప్రవాహం కొనసాగుతోంది. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో, టి.ఊహారిణి, వివిధ శాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు చర్యలతో పాటు వరద ప్రభావిత గ్రామాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. రేవుల వద్ద ఆయా గ్రామాల వీఆర్వోలు మండ్రు జక్రయ్య, రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు బి. పుష్పలత, ఎ.శ్రీదేవి చర్యలు తీసుకున్నారు.

సమర్థ గస్తీతోనే నేరాల నియంత్రణ

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- అనుమానితులను క్షుణ్ణంగా విచారించాలి
- పోలీస్ అధికారులను ఆదేశించిన ఎస్పీ తుషార్ డూడి



జిల్లాలో రాత్రి సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు

బాపట్లటౌన్: సమర్థవంతమైన గస్తీతోనే నేరాల నియంత్రణ సాధ్యమని ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్‌డూడి ఆదేశాల మేరకు గురువారం రాత్రి జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో రాత్రిపూట గస్తీ పకడ్బందీగా నిర్వహించారు. గస్తీపై శుక్రవారం ఉదయం పోలీస్ అధికారులతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ నేరాలను నియంత్రించడానికి గస్తీ విధులు ముమ్మరం చేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బంది గస్తీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పాత నేరస్థులు, చెడునడత కలిగిన వ్యక్తులను తనిఖీ చేయాలన్నారు. అనుమానిత వ్యక్తులను క్షుణ్ణంగా విచారించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సీఐ లు గస్తీ విధులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలన్నారు. అత్యవసర సమయంలో మినహా వివిధ కారణాలతో అర్ధరాత్రి బయటకు వచ్చేవారు తప్పనిసరిగా వారి యొక్క వ్యక్తిగత గుర్తింపు కార్డు ఏదైన వెంట తెచ్చుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గుర్తింపు కార్డు లేనివారిని అనుమానితులుగా పరిగణించి విచారించాల్సి ఉంటుందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. గస్తీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ప్రశ్నించినప్పుడు వారికి సహకరించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు



గుండెపాటమ్మకు నిమ్మకాలయ అలంకరణ , బూరుగులమ్మ, ప్రత్యేక అలంకరణలో బాలా త్రిపురసుందరి

రేపల్లె రూరల్: పవిత్ర శ్రావణ మాసం తొలి శుక్రవారం రేపల్లె పట్టణ, గ్రామాల్లోని పలు దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే సుప్రభాత సేవతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు, పుష్పాలతో విశేషాలంకరణలు గావించారు. రేపల్లె పట్టణ గ్రామదేవత బూరుగులమ్మకు, ఇసుకపల్లిలోని చెన్నమల్లేశ్వరస్వామి ఆలయంలో భ్రమరాంబదేవికి, ఓల్డ్ టౌన్‌లో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేటేరు గ్రామ దేవత మహాలక్ష్మి గుండెపాటమ్మ అమ్మవారిని నిమ్మకాయలతో అలంకరించారు. ఆలయాల ఆవరణంలో శ్రీ లలితా సహస్రనామం పారాయణం, విష్ణు సహస్ర నామ పారాయణం పఠించారు. కమిటీల సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

వైభవంగా శ్రావణ మాస పూజలు

భట్టిప్రోలు: శ్రావణమాసం పురస్కరించుకుని మొదటి శుక్రవారం దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పెదపులివర్రులో కొలువైన శ్రీ బాలా త్రిపురసుందరి, శ్రీ పేరిందేవి, గ్రామ దేవత గోగులమ్మ తల్లి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే భట్టిప్రోలు,అద్దేపల్లి గ్రామదేవతలు శ్రీ దండిపార్వతి శ్రీ ఆడెమ్మ తల్లి, అలాగే భట్టిప్రోలు స్మశానవాటికలో కొలువైన శ్రీ గుండిపార్వతికి పూజలు నిర్వహించారు. కోనేటిపురంలోని నాగేంద్రస్వామి, ఓలేరు గ్రామ దేవత శ్రీ ఓలేటమ్మతల్లి, వెల్లటూరు గ్రామదేవత శ్రీ కట్లమ్మ తల్లి దేవాలయాల్లో అమ్మవార్లు ప్రత్యేక అలంకారాల్లో దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవార్లకు సామూహికంగా పూజలు నిర్వహించారు.

వరాలిచ్చే తల్లి వరలక్ష్మి

వరములు ఇచ్చే తల్లి వరలక్ష్మి అని అందువల్లే అమ్మను అష్టలక్ష్మిలుగా మనం ఆరాధిస్తుంటామని టీటీడీ ధర్మాచారి, మండల ధార్మిక మండలి అధ్యక్షురాలు బూర్లె అరుణకుమారి అన్నారు. శ్రావణ మాసం తొలి శుక్రవారం పురస్కరించుకుని భట్టిప్రోలు శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో కొలువైన శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారికి సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు అగ్రిహోత్రం నరశింహ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్రతంలో 40 మంది మహిళలు పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ మురికిపూడి దుర్గాప్రసాద్ వ్రతాలను శాస్త్రోక్తంగా జరిపారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి జీవీఎల్ కుమార్ బాబు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పట్టించుకోవాలి



నివాళులర్పిస్తున్న యానాది సంఘం నాయకులు

పిట్టలవానిపాలెం: ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని శుక్రవారం యానాది సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యానాధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏకసిరి నరసింహారావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని పాలకులు, ఉన్నతస్థాయి అధికారులు నిర్వహించుకుంటున్నారని అయితే గిరిజనులకు ఉన్న సమస్యల గురించి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ ఇప్పటికైనా గిరిజనుల సమస్యల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో యానాది సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు నక్కా నాగేశ్వరరావు,పిట్టలవానిపాలెం అధ్యక్షులు కోనేటి సుబ్బారావు, యూత్ ప్రెసిడెంట్ కోనేటి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో ఆటవిక పాలన



అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బాపట్ల: రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కోకి రాఘవ రెడ్డి పేర్కొన్నారు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని తొలగించటాన్ని నిరసిస్తూ శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని డాక్టరు బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కోకి రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతుందన్నారు. విజయవాడలో డాక్టరు బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకని సైతం తొలగించటం రెడ్ బుక్ పాలనకు నిదర్శనంగా మిగిలిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరు ఎక్కడ కనిపించకూడదనే కూటమి పాలనకు ఇది నిదర్శనంగా చెప్పవచ్చన్నారు. ప్రజలే బుద్ధిచెప్పే రోజులు చంద్రబాబునాయుడుకు దగ్గరపడ్డాయని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకవిధానాలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయేప్రమాదం ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్. సయ్యద్‌పీర్, ఇనగలూరి మాల్యాద్రి, జోగి రాజా,అడే చందు,నర్రావుల వెంకట్రావు,యోహోషువా,చల్లా రామయ్య, శాయిల మురళిలుఉన్నారు.

చుండూరు ఎస్ఐ బదిలీ

చుండూరు(వేమూరు): చుండూరు పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పని చేస్తున్న షేక్ మహ్మద్ రఫీని బదిలీ చేస్తూ.. జిల్లా ఎస్పీ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మేదరమెట్ల పోలీసు స్టేషను నుంచి ఆయన బదిలీపై వచ్చారు. మళ్లీ అక్కడికే వెళ్లారు.

పశుగ్రాసంతోనే పాడిపరిశ్రమ అభివృద్ధి



గడ్డి విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో విజయ్‌కుమార్

బాపట్లటౌన్ : పశుగ్రాసంతోనే పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని ఎంపీడీవో పర్రె విజయ్ కుమార్ తెలిపారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై అందించే గడ్డి విత్తనాలను శుక్రవారం మండలంలోని నందిరాజుతోట గ్రామంలోని రైతులకు అందజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు వ్యవసాయంతోపాటు అనుబంధ రంగమైన పాడిపరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలన్నారు. సబ్సిడీపై అందించే గడ్డి విత్తనాలతో మేలైన గడ్డిని పెంచుకొని పశుసంపదను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్మిక సంస్థ మాజీ చైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మంజూరు భాష, పశుసంవర్ధక శాఖ సహాయకుడు నరేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

మత్తు వదలరా.. లఘుచిత్రం ప్రారంభం



లఘుచిత్రాన్ని ప్రారంభిస్తున్న సినీ నటుడు జయభారత్‌రెడ్డి

బాపట్ల : బాపట్ల వీఆర్ క్రియేషన్స్ సమర్పణలో నిర్మించబడుచున్న 'మత్తు వదలరా..' లఘు చిత్రాన్ని ప్రముఖ కళా దర్శకుడు, సినీ నటులు జయభారత రెడ్డి శుక్రవారం క్లాప్ కొట్టి ప్రారంభించారు. చిత్ర దర్శకులు చంద్ర శేఖర్ మాట్లాడుతూ సమాజంలో మాదకద్రవ్యాల వాడకం విపరీతంగా పెరిగిందన్నారు. సందేశాత్మకంగా లఘుచిత్రాన్ని రూపొందిస్తున్నానుమని తెలియజేశారు. కూచిపూడి కళాకారిణి, బాలనటి జి. గిరిజా రాణి ఈ చిత్రంలో నటించడం విశేషం . ఈ చిత్రానికి రచన వెంకు సనాతని అందిస్తున్నారు. అలాగే చిత్ర ప్రధాన తారాగణం ఫాతిమా, కెబియస్ రావు, షఫీ, సాయి కిరణ్, రాకేష్, పఠాన్ మహమ్మద్ ఖాన్, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్‌కు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బాపట్ల: మండలంలోని వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు షూటింగ్ బాల్‌కు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు సి.జయకుమార్ తెలిపారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగే పోటీలకు విద్యార్థులు వెళ్తున్నారని చెప్పారు. బాలుర విభాగంలో ఎస్.భానుసాయి, ఓర్సు వరుణ్‌తేజ్, బండారు చైతన్య శ్రీధర్, కె.సందీప్ రాజ్, బాలికల విభాగం నుంచి దేవరకొండ సుమశ్రీ, చెట్టుపల్లి శిరీషలు ఎంపికయ్యారు. సబ్ జూనియర్ విభాగం కూడా విజయం సాధించాలని ఉపాధ్యాయులు ఎస్.రాంబాబు సూచించారు.

దిమ్మెను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న దోవా రమేష్ రాంజీ

బాపట్ల: రాష్ట్ర రాజధాని ప్రాంతమైన విజయవాడ నడిబొడ్డులో ఏర్పాటు చేసిన డాక్టరు బీ.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద దిమ్మెను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ డిమాండ్ చేశారు. ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉన్న మ్యూజియంలోకి కొంతమంది ప్రవేశించి శిలా ఫలకలను తొలగించటం చట్టవ్యతిరేకమైన పనిగా భావించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.కోటయ్య, పి.హేబేలు,కె.వినయ్‌రాజు ఉన్నారు.

అక్రమ సాగుపై వినతి



కర్లపాలెం: కర్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని తాగునీటి చెరువును ఓ వ్యక్తి ఆక్రమించుకుని పూడ్చి సాగు చేసుకుంటున్నాడని ఆ చెరువును ఆక్రమణల నుంచి విడిపించి కర్లపాలెం గ్రామ పంచాయతీకి అప్పగించాలని బీజేపీ నాయకులు షేక్ కరిముల్లా, నల్లమోతువారిపాలెం రైతులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. చెరువును ఆక్రమించుకుని సాగుచేస్తున్న వ్యక్తి పక్కన ఉన్న పంట కాలువను కూడా ఆక్రమించుకున్నాడని, దిగువ భూముల రైతులు పంట కాలువను తవ్వుకునేందుకు ప్రయత్నం చేయగా బోది కూడా నాదేనంటూ దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని తగిన చర్యలు తీసుకోవలసిందిగా వినతిపత్రంలో కోరారు. రైతులు బేసాబత్తుని రాములు గుర్రాల వెంకయ్య, వై.అచ్చయ్య, డి.బ్రమ్మయ్య, సుబ్బారావు ఉన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కొల్లూరు : విద్యుత్తు సబ్‌స్టేషన్ మరమ్మతులలో భాగంగా శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ కె.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కొల్లూరు, రావికంపాడు, దోనేపూడి, గాజుల్లంక ఫీడర్‌ల పరిధిలో ఉన్న గ్రామాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు నీటి సరఫరా నిలుపుదల

బాపట్ల: బాపట్ల పట్టణంలో మంచినీటి పైపు లైన్లు మరమ్మతులు కారణంగా నీటి సరఫరాను నిలుపుదల చేస్తున్న మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం లీకులు నివారణ చేపట్టి ఆదివారం నుంచి నీటి సరఫరా సజావుగా జరిగేవిధంగా చూస్తామని తెలిపారు. ప్రజలు ఈవిషయాన్ని గుర్తించాలని సూచించారు.

ఎంపీడీవోల బదిలీ

వేమూరు: వేమూరు నియోజకవర్గంలోని నలుగురు ఎంపీడీవోలను బదిలీ చేస్తూ.. జిల్లా జెడ్పీ కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వచ్చాయి. వేమూరు ఎంపీడీవో శేషగిరి రావును కృష్ణా జిల్లా గన్నవరం మండలానికి, కొల్లూరు ఎంపీడీఓ లక్ష్మీకుమారి కృష్ణా జిల్లాకు, అమర్తలూరు ఎంపీడీవో స్వరూపరాణి ప్రకాశం జిల్లాకుచ చుండూరు ఎంపీడీవో అరుంధతి కృష్ణా జిల్లాకు బదిలీ చేశారు. మైత్రేయి, రత్నరాజు, రైతులు పాల్గొన్నారు.

ఈ–క్రాప్ బుకింగ్ తప్పనిసరి

భట్టిప్రోలు: రైతులు తప్పని సరిగా ఈ–క్రాప్ బుకింగ్ చేసుకోవాలని బాపట్ల జిల్లా వనరుల శాఖ, రైతు శిక్షణా కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం భట్టిప్రోలులో వరి పంట పొలాలను ఆయన క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా వెద పెట్టిన, నాట్లు వేసిన పంట పొలాల్లో ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వరి వచ్చే సూక్ష్మ ధాతు లోపాలైన జింక్, ఇనుప ధాతు లోపాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను తెలియ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి జి. మీరయ్య, ఎఈవో స్వప్న, వీఎఎలు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

కొల్లూరు : పేకాడుతున్న జూదరులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు కొల్లూరు పోలీసులు తెలిపారు. శుక్రవారం కొల్లూరు కరకట్ట దిగువనున్న ఇటుక బట్టీలలో పేకాట జరుగుతున్నట్లు అందిన సమాచారంతో కొల్లూరు ఎస్ఐ రవీంద్రరెడ్డి సిబ్బందితో కలసి దాడులు చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.1,310 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి తెనాలి కోర్టుకు హాజరుపర్చనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీ.. వ్యక్తికి గాయాలు

బాపట్లటౌన్: ఆగి ఉన్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కేసులో వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పొన్నూరు మండలం, మన్నవ గ్రామానికి చెందిన అన్నవరపు సౌజన్య తన భర్త కురేష్‌బాబుతో కలిసి బాపట్ల మండలం, ఈతేరు గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్ళి వస్తోంది. మార్గమధ్యలో ద్విచక్రవాహనం నిలుపుదల చేసి ఉండగా అదే సమయంలో పొన్నూరు నుంచి బాపట్ల వైపు వస్తున్న ఏపీ 016/టీసీ/104 నంబరు గల వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో కురేష్‌బాబుకు తీవ్రగాయాలయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కోడి పందేల శిబిరంపై పోలీసుల దాడి

నగరం: మండలంలోని నాగిశెట్టివారిపాలెంలోని కోడి పందేల శిబిరంపై శుక్రవారం నగరం పోలీసులు నిర్వహించారు. ఈ దాడులలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, ఒక కొడిపుంజు, రూ.850 నగదును స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల్లో ఎక్కడైనా కొడి పందేలు,పేకాట నిర్వహిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

క్లుప్తంగా

12 నుంచి సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ

పిట్టలవానిపాలెం: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు గ్రామ సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రమణమూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో పారిశుద్ధ్యం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, వీధి దీపాలు, పలు అంశాలపై మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉద్యోగాలకు 31 మంది ఎంపిక

రేపల్లె రూరల్: పట్టణంలోని శారద ఐటీఐ కళాశాలలో పేరేచర్ల జోనల్ ప్రైవేట్ కంపెని ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 31 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ బడుగు వెంకట నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సుస్థిర సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు



పిట్టలవానిపాలెం: సుస్థిర సేంద్రియ వ్యవసాయంతో తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చని మంతెనవారిపాలెం యూనిట్ ఎల్‌టీ సౌజన్య తెలిపారు. మండలంలోని గోకరాజునల్లిబోయినవారిపాలెంలో రైతు మేకల వీరయ్య వరి పొలంలో శుక్రవారం వరి నారు మడిని శుద్ధి చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవామృతంతో వరి పైరు బలంగా పెరుగుతుందని తెలిపారు. జీవామృతం తయారీకి 5 లీటర్ల ఆవు మూత్రం, 20 లీటర్ల నీరు, 2 కిలోల ఆవుపేడ, పుట్ట మన్ను గుప్పెడు, శనగ పిండి అరకేజీ ప్లాస్టిక్ డ్రమ్ములో కలియబెట్టాలని తెలిపారు. దీనిని వరి పొలంలో పిచికారీ చేయడం వల్ల పైరు ఏపుగా పెరుగుతుందని తెలిపారు.

ప్రారంభమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణ తరగతులు

రేపల్లె రూరల్: ప్రభుత్వ అందిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని స్కిల్ డెవలప్‌మెంట్ రేపల్లె ఇన్‌చార్జి సీహెచ్ రవికుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏబీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ పీఎంకేవీవై ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ట్రైనింగ్ సెంటర్‌లో డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుల్లో శిక్షణ అందిస్తారని తెలిపారు. పరిశ్రమలకు అనుగుణంగా ఇవ్వనున్న ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ సర్టిఫికెట్‌తో పాటు అర్హతలను బట్టి అభ్యర్థులకు ఆయా కంపెనీలలో ఉద్యోగ కల్పన లభిస్తుందని చెప్పారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి, ఇంటర్ గాని, ఏదైనా డిగ్రీ చదివి పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు 93474 68946 నంబరుకు సంప్రదించవచ్చని వెల్లడించారు.

నిబంధనల ప్రకారమే ఎస్ఎంసీ ఎన్నిక

చెరుకుపల్లి: పాఠశాల విద్యాకమిటీ ఎన్నిక నిబంధనల ప్రకారం నిర్వహిస్తే తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని నడింపల్లి ఎంపీపీ (హెచ్‌ఈ) పాఠశాల ఉపాధ్యాయుడు మొగలిపువ్వు శ్రీనివాసరావు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నిలకు రెండు రోజుల ముందుగానే విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు తెలియపరిచానన్నారు. ఎన్నికకు 8మంది వచ్చి సంతకాలు చేసిన తరువాతే ఎన్నిక ఏకగ్రీవం అయిందని అన్నారు. అయితే గ్రామంలో కొందరు వ్యక్తులు పాఠశాల విద్యా కమిటీ ఎన్నికను కూడా రాజకీయం చేయాలని తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు.

భవన నిర్మాణాలకు భూమి పూజ




నగరం: రాష్ట్రీయ ఉచ్చతర్ సర్వశిక్షా అభియాన్ (రూసా) నిధులతో కళాశాలలో నూతన భవన నిర్మాణాలు చేస్తున్నట్లు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్యచౌదరి చెప్పారు. స్థానిక ఎస్వీఆర్ఎం కళాశాలలో శుక్రవారం నూతన భవన నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. నూతన భవన నిర్మాణాలకు రూసా కోటి రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అనగాని హరికృష్ణ, డాక్టర్ వీరరాఘవయ్య, ఎన్వీకే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శాంతించిన కృష్ణమ్మ..



భట్టిప్రోలు మండలం ఓలేరు పల్లెపాలెం వద్ద వరద నీటి ప్రవాహం



పెసర్లంక అరవింద వారధి వద్ద వరద ప్రవాహం



పోతార్లంక సమీపంలో వరద నీటిలో అరటి తోట



దోనేపూడి కరకట్ట దిగువున వరద నీటిలో రాకపోకలు



లంక గ్రామాలకు వెళుతున్న 104 వాహనం

కొల్లూరు : కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చితే పంటలు కోల్పోతామన్న రైతుల ఆవేదన.. కృష్ణా నది విశ్వరూపానికి ఎటువంటి పెను విపత్తు చోటుచేసుకుంటుందోనన్న భయాందోళనతో గడుపుతున్న తీర ప్రాంత వాసులు. అధికారులకు శాంతించిన కృష్ణమ్మ ఊరట కలిగించింది. కృష్ణమ్మ ఉధృతి శుక్రవారం తెల్లవారుజాము నుంచి తగ్గడంతో నదీ తీర గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని సుమారు 18 గ్రామాలకు తోడు, గుంటూరు, కృష్ణా జిల్లాల పరిధిలోని ఐదు లంక గ్రామాల ప్రజలు మూడు రోజుల నుంచి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగించారు. వరద నీటిని భారీగా ప్రకాశం బ్యారేజ్ నుంచి దిగువకు విడుదల చేసిన పక్షంలో గ్రామాలు వరద ముంపు భారిన పడతాయన్న ఆందోళనకు గురయ్యారు. లంక గ్రామాల్లోని సుమారు 9 వేల ఎకరాలకు పైగా వాణిజ్య పంటలైన పసుపు, కంద, అరటి, తమలపాకు, బొప్పాయి, కూరగాయలు, మొక్కజొన్న, జామను రైతులు సాగు చేస్తున్నారు. తోటలు వరద ముంపునకు గురయ్యి.. నష్టాల పాలవుతామన్న ఆందోళనతో రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. పెసర్లంక అరవింద వారధి ఎగువున ఏర్పడిన గండి నుంచి నీరు పల్లపు భూముల్లోకి ప్రవేశించకుండా ప్రజా చైతన్యంతో అడ్డుకట్ట ఏర్పాటు చేశారు. దిగువ భాగం నుంచి నీటి ఊట భారీగా రావడంతో.. యంత్రాల సాయంతో అడ్డు కట్టను పటిష్ఠ పరిచేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కృష్ణా నదీ తీర ప్రాంత గ్రామాలకు ప్రస్తుతానికి వరద ముప్పు తొలగడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంటున్నారు. దోనేపూడి కరకట్ట దిగువనున్న లోలెవల్ వంతెనపై నుంచి నీరు ప్రవహిస్తోంది. చినరేవు వెంబడి పల్లపు భూముల్లో పలుచోట్ల ఇటుక బట్టీలు, గడ్డి కయ్యలు, అరటి తోటల్లోకి వరద నీరు ప్రవేశించింది. ప్రకాశం బ్యారేజ్ నుంచి 2.52 లక్షల క్యూసెక్కులకు పరిమితం చేసి దిగువకు విడుదల చేస్తుండటంతో నదిలో నీరు తగ్గుముఖం పట్టి, నదీ ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది.

సాధారణంగా వరద ప్రవాహం

భట్టిప్రోలు: మండలంలోని పల్లెపాలెం వద్ద 10 అడుగుల ఎత్తులో వరద నీరు ప్రవహిస్తోంది. లంక గ్రామాల్లోని పెదపులివర్రు–పెసర్లంక, ఓలేరు–పెసర్లంక, కోళ్లపాలెం–పెసర్లంక చప్టాల కింద నుంచి నీటి ప్రవాహం కొనసాగుతోంది. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో, టి.ఊహారిణి, వివిధ శాఖల అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు చర్యలతో పాటు వరద ప్రభావిత గ్రామాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. రేవుల వద్ద ఆయా గ్రామాల వీఆర్వోలు మంద్రు జక్రయ్య, రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు బి. పుష్పలత, ఎ.శ్రీదేవి చర్యలు తీసుకున్నారు.

పశుగ్రాసంతోనే పాడిపరిశ్రమ అభివృద్ధి



గడ్డి విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో విజయ్‌కుమార్

బాపట్లటౌన్ : పశుగ్రాసంతోనే పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని ఎంపీడీవో పర్రె విజయ్ కుమార్ తెలిపారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై అందించే గడ్డి విత్తనాలను శుక్రవారం మండలంలోని నందిరాజుతోట గ్రామంలోని రైతులకు అందజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు వ్యవసాయంతోపాటు అనుబంధ రంగమైన పాడిపరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలన్నారు. సబ్సిడీపై అందించే గడ్డి విత్తనాలతో మేలైన గడ్డిని పెంచుకొని పశుసంపదను అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లుగీత కార్మిక సంస్థ మాజీ చైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మంజూరు భాష, పశుసంవర్ధక శాఖ సహాయకుడు నరేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

మత్తు వదలరా.. లఘుచిత్రం ప్రారంభం



లఘుచిత్రాన్ని ప్రారంభిస్తున్న సినీ నటుడు జయభారత్‌రెడ్డి

బాపట్ల : బాపట్ల వీఆర్ క్రియేషన్స్ సమర్పణలో నిర్మించబడుచున్న 'మత్తు వదలరా..' లఘు చిత్రాన్ని ప్రముఖ కళా దర్శకుడు, సినీ నటులు జయభారత రెడ్డి శుక్రవారం క్లాప్ కొట్టి ప్రారంభించారు. చిత్ర దర్శకులు చంద్ర శేఖర్ మాట్లాడుతూ సమాజంలో మాదకద్రవ్యాల వాడకం విపరీతంగా పెరిగిందన్నారు. సందేశాత్మకంగా లఘుచిత్రాన్ని రూపొందిస్తున్నానుమని తెలియజేశారు. కూచిపూడి కళాకారిణి, బాలనటి జి. గిరిజా రాణి ఈ చిత్రంలో నటించడం విశేషం. ఈ చిత్రానికి రచన వెంకు సనాతని అందిస్తున్నారు. అలాగే చిత్ర ప్రధాన తారాగణం ఫాతిమా, కెబియస్ రావు, షఫీ, సాయి కిరణ్, రాకేష్, పఠాన్ మహమ్మద్ ఖాన్, రబ్బానీ తదితరులు పాల్గొన్నారు.

షూటింగ్ బాల్‌కు విద్యార్థుల ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

బాపట్ల: మండలంలోని వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు షూటింగ్ బాల్‌కు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు సి.జయకుమార్ తెలిపారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగే పోటీలకు విద్యార్థులు వెళ్తున్నారని చెప్పారు. బాలుర విభాగంలో ఎన్.భానుసాయి, ఓర్సు వరుణ్‌తేజ్, బండారు చైతన్య శ్రీధర్, కె.సందీప్ రాజ్, బాలికల విభాగం నుంచి దేవరకొండ సుమశ్రీ, చెట్టుపల్లి శిరీషలు ఎంపికయ్యారు. సబ్ జూనియర్ విభాగం కూడా విజయం సాధించాలని ఉపాధ్యాయులు ఎస్.రాంబాబు సూచించారు.

దిమ్మెను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న దోవా రమేష్ రాంజీ

బాపట్ల: రాష్ట్ర రాజధాని ప్రాంతమైన విజయవాడ నడిబొడ్డులో ఏర్పాటు చేసిన డాక్టరు బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద దిమ్మెను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ డిమాండ్ చేశారు. ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ మాట్లాడుతూ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఉన్న మ్యూజియంలోకి కొంతమంది ప్రవేశించి శిలా ఫలకలను తొలగించటం చట్టవ్యతిరేకమైన పనిగా భావించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.కోటయ్య, పి.హేబేలు,కె.వినయ్‌రాజు ఉన్నారు.

అక్రమ సాగుపై వినతి



కర్లపాలెం: కర్లపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని తాగునీటి చెరువును ఓ వ్యక్తి ఆక్రమించుకుని పూడ్చి సాగు చేసుకుంటున్నాడని ఆ చెరువును ఆక్రమణల నుంచి విడిపించి కర్లపాలెం గ్రామ పంచాయతీకి అప్పగించాలని బీజేపీ నాయకులు షేక్ కరిముల్లా, నల్లమోతువారిపాలెం రైతులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. చెరువును ఆక్రమించుకుని సాగుచేస్తున్న వ్యక్తి పక్కన ఉన్న పంట కాలువను కూడా ఆక్రమించుకున్నాడని, దిగువ భూముల రైతులు పంట కాలువను తవ్వుకునేందుకు ప్రయత్నం చేయగా బోది కూడా నాదేనంటూ దౌర్జన్యం చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని తగిన చర్యలు తీసుకోవలసిందిగా వినతిపత్రంలో కోరారు. రైతులు బేసాబత్తుని రాములు గుర్రాల వెంకయ్య, వై.అచ్చయ్య, డి.బ్రమ్మయ్య, సుబ్బారావు ఉన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కొల్లూరు : విద్యుత్తు సబ్‌స్టేషన్ మరమ్మతులలో భాగంగా శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ కె.సుధాకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కొల్లూరు, రావికంపాడు, దోనేపూడి, గాజుల్లంక ఫీడర్‌ల పరిధిలో ఉన్న గ్రామాల్లో ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు నీటి సరఫరా నిలుపుదల

బాపట్ల: బాపట్ల పట్టణంలో మంచినీటి పైపు లైన్లు మరమ్మతులు కారణంగా నీటి సరఫరాను నిలుపుదల చేస్తున్న మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం లీకులు నివారణ చేపట్టి ఆదివారం నుంచి నీటి సరఫరా సజావుగా జరిగేవిధంగా చూస్తామని తెలిపారు. ప్రజలు ఈవిషయాన్ని గుర్తించాలని సూచించారు.

ఎంపీడీవోల బదిలీ

వేమూరు: వేమూరు నియోజకవర్గంలోని నలుగురు ఎంపీడీవోలను బదిలీ చేస్తూ.. జిల్లా జెడ్పీ కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వచ్చాయి. వేమూరు ఎంపీడీవో శేషగిరి రావును కృష్ణా జిల్లా గన్నవరం మండలానికి, కొల్లూరు ఎంపీడీఓ లక్ష్మీకుమారి కృష్ణా జిల్లాకు, అమర్తలూరు ఎంపీడీవో స్వరూపరాణి ప్రకాశం జిల్లాకుచ చుండూరు ఎంపీడీవో అరుంధతి కృష్ణా జిల్లాకు బదిలీ చేశారు.
మైత్రేయి, రత్నరాజు, రైతులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరి

భట్టిప్రోలు: రైతులు తప్పని సరిగా ఈ–క్రాప్ బుకింగ్ చేసుకోవాలని బాపట్ల జిల్లా వనరుల శాఖ, రైతు శిక్షణా కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్ పేర్కొన్నారు. శుక్రవారం భట్టిప్రోలులో వరి పంట పొలాలను ఆయన క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా వెద పెట్టిన, నాట్లు వేసిన పంట పొలాల్లో ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే వరి వచ్చే సూక్ష్మ ధాతు లోపాలైన జింక్, ఇనుప ధాతు లోపాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలను తెలియ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి జి. మీరయ్య, ఎఈవో స్వప్న, వీఎఎలు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

కొల్లూరు : పేకాడుతున్న జూదరులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు కొల్లూరు పోలీసులు తెలిపారు. శుక్రవారం కొల్లూరు కరకట్ట దిగువనున్న ఇటుక బట్టీలలో పేకాట జరుగుతున్నట్లు అందిన సమాచారంతో కొల్లూరు ఎస్‌ఐ రవీంద్రరెడ్డి సిబ్బందితో కలసి దాడులు చేసి నలుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.1,310 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి తెనాలి కోర్టుకు హాజరుపర్చనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనం ఢీ.. వ్యక్తికి గాయాలు

బాపట్లటౌన్: ఆగి ఉన్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కేసులో వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పొన్నూరు మండలం, మన్నవ గ్రామానికి చెందిన అన్నవరపు సౌజన్య తన భర్త కురేష్‌బాబుతో కలిసి బాపట్ల మండలం, ఈతేరు గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్ళి వస్తోంది. మార్గమధ్యలో ద్విచక్రవాహనం నిలుపుదల చేసి ఉండగా అదే సమయంలో పొన్నూరు నుంచి బాపట్ల వైపు వస్తున్న ఏపీ 016/టీసీ/104 నంబరు గల వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో కురేష్‌బాబుకు తీవ్రగాయాలయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కోడి పందేల శిబిరంపై పోలీసుల దాడి

నగరం: మండలంలోని నాగిశెట్టివారిపాలెంలోని కోడి పందేల శిబిరంపై శుక్రవారం నగరం పోలీసులు నిర్వహించారు. ఈ దాడులలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, ఒక కోడిపుంజు, రూ.850 నగదును స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల్లో ఎక్కడైనా కోడి పందేలు,పేకాట నిర్వహిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

సమర్థ గస్తీతోనే నేరాల నియంత్రణ

- విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- అనుమానితులను క్షుణ్ణంగా విచారించాలి
- పోలీస్ అధికారులను ఆదేశించిన ఎస్పీ తుషార్ డూడి



జిల్లాలో రాత్రి సమయంలో గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు

బాపట్లటౌన్: సమర్థవంతమైన గస్తీతోనే నేరాల నియంత్రణ సాధ్యమని ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్‌డూడి ఆదేశాల మేరకు గురువారం రాత్రి జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో రాత్రిపూట గస్తీ పకడ్బందీగా నిర్వహించారు. గస్తీపై శుక్రవారం ఉదయం పోలీస్ అధికారులతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ నేరాలను నియంత్రించడానికి గస్తీ విధులు ముమ్మరం చేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ సిబ్బంది గస్తీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పాత నేరస్థులు, చెడునడత కలిగిన వ్యక్తులను తనిఖీ చేయాలన్నారు. అనుమానిత వ్యక్తులను క్షుణ్ణంగా విచారించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐ, సీఐ లు గస్తీ విధులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలన్నారు. అత్యవసర సమయంలో మినహా వివిధ కారణాలతో అర్ధరాత్రి బయటకు వచ్చేవారు తప్పనిసరిగా వారి యొక్క వ్యక్తిగత గుర్తింపు కార్డు ఏదైన వెంట తెచ్చుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గుర్తింపు కార్డు లేనివారిని అనుమానితులుగా పరిగణించి విచారించాల్సి ఉంటుందనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. గస్తీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది ప్రశ్నించినప్పుడు వారికి సహకరించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు



గుండెపాటమ్మకు నిమ్మకాలయ అలంకరణ , బూరుగులమ్మ, ప్రత్యేక అలంకరణలో బాలా త్రిపురసుందరి

రేపల్లె రూరల్: పవిత్ర శ్రావణ మాసం తొలి శుక్రవారం రేపల్లె పట్టణ, గ్రామాల్లోని పలు దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే సుప్రభాత సేవతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పట్టు వస్త్రాలు, పుష్పాలతో విశేషాలంకరణలు గావించారు. రేపల్లె పట్టణ గ్రామదేవత బూరుగులమ్మకు, ఇసుకపల్లిలోని చెన్నమల్లేశ్వరస్వామి ఆలయంలో భ్రమరాంబదేవికి, ఓల్డ్ టౌన్‌లో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేటేరు గ్రామ దేవత మహాలక్ష్మి గుండెపాటమ్మ అమ్మవారిని నిమ్మకాయలతో అలంకరించారు. ఆలయాల ఆవరణంలో శ్రీ లలితా సహస్రనామం పారాయణం, విష్ణు సహస్ర నామ పారాయణం పటించారు. కమిటీల సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

వైభవంగా శ్రావణ మాస పూజలు

భట్టిప్రోలు: శ్రావణమాసం పురస్కరించుకుని మొదటి శుక్రవారం దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పెదపులివర్రులో కొలువైన శ్రీ బాలా త్రిపురసుందరి, శ్రీ పేరిందేవి, గ్రామ దేవత గోగులమ్మ తల్లి ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే భట్టిప్రోలు,అద్దేపల్లి గ్రామదేవతలు శ్రీ దండిపార్వతి శ్రీ ఆడెమ్మ తల్లి, అలాగే భట్టిప్రోలు స్మశానవాటికలో కొలువైన శ్రీ గుండిపార్వతికి పూజలు నిర్వహించారు. కోనేటిపురంలోని నాగేంద్రస్వామి, ఓలేరు గ్రామ దేవత శ్రీ ఓలేటమ్మతల్లి, వెల్లటూరు గ్రామదేవత శ్రీ కట్లమ్మ తల్లి దేవాలయాల్లో అమ్మవార్లు ప్రత్యేక అలంకారాల్లో దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవార్లకు సామూహికంగా పూజలు నిర్వహించారు.

వరాలిచ్చే తల్లి వరలక్ష్మి

వరములు ఇచ్చే తల్లి వరలక్ష్మి అని అందువల్లే అమ్మను అష్టలక్ష్మిలుగా మనం ఆరాధిస్తుంటామని టీటీడీ ధర్మాచారి, మండల ధార్మిక మండలి అధ్యక్షురాలు బూర్లె అరుణకుమారి అన్నారు. శ్రావణ మాసం తొలి శుక్రవారం పురస్కరించుకుని భట్టిప్రోలు శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో కొలువైన శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారికి సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు అగ్రిహోత్రం నరశింహ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్రతంలో 40 మంది మహిళలు పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ మురికిపూడి దుర్గాప్రసాద్ వ్రతాలను శాస్త్రోక్తంగా జరిపారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి జీవీఎల్ కుమార్ బాబు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పట్టించుకోవాలి



నివాళులర్పిస్తున్న యానాది సంఘం నాయకులు

పిట్టలవానిపాలెం: ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని శుక్రవారం యానాది సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏకసిరి నరసింహారావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీల దినోత్సవాన్ని పాలకులు, ఉన్నతస్థాయి అధికారులు నిర్వహించుకుంటున్నారని అయితే గిరిజనులకు ఉన్న సమస్యల గురించి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ ఇప్పటికైనా గిరిజనుల సమస్యల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో యానాది సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు నక్కా నాగేశ్వరరావు,పిట్టలవానిపాలెం అధ్యక్షులు కోనేటి సుబ్బారావు, యూత్ ప్రెసిడెంట్ కోనేటి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో ఆటవిక పాలన



అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బాపట్ల: రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతోందని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి పేర్కొన్నారు. విజయవాడలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని తొలగించటాన్ని నిరసిస్తూ శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని డాక్టరు బీ.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కోకి రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతుందన్నారు. విజయవాడలో డాక్టరు బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన శిలాపలకని సైతం తొలగించటం రెడ్ బుక్ పాలనకు నిదర్శనంగా మిగిలిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేరు ఎక్కడ కనిపించకూడదనే కూటమి పాలనకు ఇది నిదర్శనంగా చెప్పవచ్చన్నారు. ప్రజలే బుద్ధిచెప్పే రోజులు చంద్రబాబునాయుడుకు దగ్గరపడ్డాయని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు పేర్కొన్నారు. ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు మాట్లాడుతూ ప్రజావ్యతిరేకవిధానాలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయేప్రమాదం ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్. సయ్యద్‌పీర్, ఇనగలూరి మాల్యాద్రి, జోగి రాజా,అడే చందు,నర్రావుల వెంకట్రావు,యోహోషువా,చల్లా రామయ్య, శాయిల మురళిలుఉన్నారు.

చుండూరు ఎస్ఐ బదిలీ

చుండూరు(వేమూరు): చుండూరు పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా పని చేస్తున్న షేక్ మహ్మద్ రఫీని బదిలీ చేస్తూ.. జిల్లా ఎస్పీ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మేదరమెట్ల పోలీసు స్టేషను నుంచి ఆయన బదిలీపై వచ్చారు. మళ్లీ అక్కడికే వెళ్లారు.